# తెలుగు రాష్ట్రాల సీఎంల సంక్రాంతి శుభాకాంక్షలు

హైదరాబాద్,జనవరి13(ఆర్ఎన్ఎ): తెలుగు రాష్ట్రాల ప్రజలకు ముఖ్యమంత్రులు కేసీఆర్, జగన్మోహన్‌రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజల జీవితంలో నిత్యం కాంతులు విరజల్లేలా దేవతలు దీవించాలని తెలంగాణ సీఎం కేసీఆర్ ఆకాంక్షించారు. ప్రజలంతా సంతోషంగా సంక్రాంతి నిర్వహించుకోవాలని అన్నారు.

పతీ ఇంటా సుఖశాంతులు, సౌభ్రాతృత్వం, సౌభాగ్యం వెల్లివిరియాలని కోరారు. సంస్కృతీ సంప్రదాయాలకు మనమిచ్చే గౌరవానికి సంక్రాంతి ప్రతీక అని ఏపీ సీఎం జగన్ అన్నారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని ఆయన వ్యాఖ్యానించారు. గత 7 నెలల్లో రైతు సంక్షేమానికి చర్యలు తీసుకున్నామని చెబుతూ.. సంక్రాంతి పండగను ప్రతి కుటుంబం సంతోషంగా జరుపుకోవాలని కోరారు.


# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | మంగళవారం 14-1-2020 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-20 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :26 | సంచిక: 145 | పేజీలు: 4 | వెల: రూ.1/-





# సీఎం కేసీఆర్ తో ఏపీ సీఎం వైఎస్ జగన్ భేటీ



హైదరాబాద్, జనవరి 13: ప్రగతిభవన్ లో ఇవాళ ఆంధ్రప్రదేశ్ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావుతో సమావేశమయ్యారు. మధ్యాహ్న భోజనం అనంతరం ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పలు కీలక అంశాలపై చర్చించనున్నారు. సీఎం కేసీఆర్ వెంట మంత్రి కేటీఆర్ ఉండగా..ఏపీ సీఎం జగన్ తో ఎంపీ విజయసాయిరెడ్డి ఉన్నారు. నదీజలాలు, విద్యుత్ ఉద్యోగులు తదితర విభజనకు సంబంధించిన అంశాలపై ఈ భేటీలో చర్చించే అవకాశం ఉన్నట్టు తెలిసింది. ఏపీలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం విభజన సమస్యలను పరిష్కరించుకొనేందుకు ముందుకొచ్చింది. ఈ మేరకు అప్పటి గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్ చొరవతో ఇరు రాష్ట్రాల సీఎంల భేటీకి అనువైన వాతావరణం ఏర్పడింది.

2019లో జరిగిన ఎట్‌హోం కార్యక్రమానికి ఇద్దరు సీఎంలు హాజరయ్యారు. వారితో గవర్నర్ ప్రాథమికంగా భేటీ అయిన సందర్భంగా ఇరు రాష్ట్రాల సీఎంలు విభజన సమస్యలు పరిష్కరించుకోవడానికి ముందుకొచ్చారు. ఖాళీగా ఉన్న సచివాలయ భవనాలను సీఎం కేసీఆర్ కోరిక మేరకు తెలంగాణకు ఇచ్చేందుకు ఏపీ సీఎం జగన్ సుముఖత వ్యక్తంచేశారు. ఆ వెంటనే సచివాలయ భవనాలను తెలంగాణకు అప్పగించారు. అనంతరం విభజన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 2019 జూన్ 11వ తేదీన నాటి గవర్నర్‌కు ఏపీ సీఎం జగన్ లేఖరాశారు. స్పందించిన గవర్నర్.. విభజన సమస్యలను మంచి వాతావరణంలో పరిష్కరించుకోవాలని కోరు తూ 2019 జూన్ 12న ఇరురాష్ట్రాల సీఎంలకు లేఖ రాశారు.

# కేంద్రం సంచలన నిర్ణయం..

### – చంద్రబాబుకి ఎన్ఎస్‌జీ భద్రత తొలగింపు
### – బాబుతో పాటు మరో 13మందికి తొలగించిన కేంద్రం

న్యూఢిల్లీ, జనవరి13(ఆర్ఎన్ఎ) : కేంద్రం సంచలన నిర్ణయం తీసుకుంది. వీఐపీలకు రక్షణ కల్పించే బ్లాక్ క్యాట్ భద్రతను ఉపసహరించాలని నిర్ణయించారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుతో సహా 13మందికి సెక్యూరిటీని ఉపసంహరించనున్నారు. కేంద్ర హోంశాఖ వర్గాల సమాచారం మేరకు.. ఎన్ఎస్‌జీ ఇకపై కౌంటర్ టెర్రరిస్ట్, యాంటీ హైజాక్ వంటి తమ ప్రధాన విధులపై ఫోకస్ పెట్టనున్నాయట. అంతేకాదు కొంతమంది వీఐపీలకు ఎన్ఎస్‌జీతో భద్రత కల్పించడం కాస్త భారంగా కూడా మారిందట. అందుకే ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఈ వీఐపీలకు ఎన్ఎస్‌జీ సెక్యూరిటీని తొలగించి.. పారా మిలిటరీ దళాలతో భద్రతను కల్పించాలని భావిస్తున్నారట. ఎన్ఎస్‌జీ కమాండోలు కేంద్రమంత్రి రాజ్ నాథ్ సింగ్, యూపీ సీఎం యోగి ఆదిత్య నాథ్, శర్వానంద సోనోవాల్, మాయావతి, ఫరూక్ అబ్దుల్లా, అద్వానీ, ములాయం సింగ్ యాదవ్, ప్రకాశ్ సింగ్ బాదల్‌లు ఉన్నారు. వీరికి ఒక్కొక్కరి 25మంది బ్లాక్ క్యాట్ కమాండోలను కేటాయిస్తున్నారు. ఇప్పుడు వీరికి భద్రతను తగ్గిస్తే.. దాదాపు 450 మంది ఎన్ఎస్‌జీ కమాండోలు అందుబా టులోకి వస్తారు. వీరిని పరిస్థితిని బట్టి అత్యవసర సమయాల్లో భద్రత కోసం ఉపయోగించుకోవచ్చని ప్రభుత్వం భావిస్తోం ది. అంతేకాదు ఎన్డీఏ సర్కార్ ఇటీవలే పలువురు వీఐపీలకు భద్రతను ఎస్పీజీ తగ్గించిన సంగతి తెలిసిందే. ఈ ఎన్ఎస్‌జీని యాంటీ టెర్రరిస్ట్, యాంటీ హైజాక్ ఆపరేషన్ల కోసం 1984లో ఏర్పాటు చేశారు. తర్వాత ప్రముఖుల భద్రత కోసం కేటాయి ంచారు. కానీ వీఐపీల భద్రత తమకు సంబ ంధం లేదని అధికారులు చెబు తున్నారట.. ఈ అదనపు బాధ్యతలు భారం గా మారా యనేది వారి వాదన. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో కమాండలో అవసరం ఉండట ంతో.. ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

# ఫిలిప్పీన్స్‌లో పేలిన తాల్ అగ్నిపర్వతం

### 286 విమాన రాకపోకలపై ఆంక్షలు

మనీలా,జనవరి13(ఆర్ఎన్ఎ): ఫిలిప్పీన్స్ దేశంలోని తాల్ అగ్నిపర్వతం సోమవారం పేలింది. పేలుడుతో భారీగా లావా ప్రవహించింది. దీంతో 8వేల మంది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు అధికారులు. అగ్నిపర్వతం పేలుడుతో వెదజల్లిన లావా, పొగతో ఫిలిప్పీన్స్ దేశంలో సోమవారం 286 విమానాల రాకపోకలను రద్దు చేశారు. అగ్నిపరత్వం పేలుడు కారణంగా వ్యవసాయ భూములు, భవనాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. మనీలా నగరంతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో లావా ప్రవహించడంతో దుమ్ముధూళి వ్యాపించింది. దీంతో స్కూళ్లతో పాటు ప్రభుత్వ కార్యాలయాలను మూసివేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఫిలిప్పీన్స్ దేశంలో తాల్ అగ్నిపర్వతం 1977లో పేలింది. అంతకు ముందు 1911వ సంవత్సరం జనవరిలో పేలడం వల్ల 1335 మంది మరణించారు. అగ్నిపరత్వం పేలుడు వల్ల వ్యవసాయ భూములు, భవనాలు దెబ్బతిన్నాయి.మనీలా నగరంతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో లావా వల్ల దుమ్ముధూళి వ్యాపించడంతో పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలను మూసివేశారు. లావా వెదజల్లడం వల్ల దుమ్ము ధూళి వ్యాపించినందు వల్ల ప్రజలు డస్ట్ మాస్క్ లు ధరించి ఇళ్లలోపల ఉండాలని ఫిలిప్పీన్స్ అధికారులు కోరారు.

# ఆందోళనకారులను చంపొద్దు

### – ఇరాన్‌కు ట్రంప్ మరోసారి హెచ్చరికలు..!

వాషింగ్టన్, జనవరి13(ఆర్ఎన్ఎ) : ఇరాన్ ప్రభుత్వానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి హెచ్చరికలు జారీ చేశారు. ఉక్రెయిన్ విమానాన్ని పొరపాటున తామే కూల్చామని ప్రభుత్వం అంగీకరించిన నేపథ్యంలో ఇరాన్‌లో ప్రజలు సొంత ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఆందోళనకారులను చంపొద్దని ట్రంప్ ఇరాన్‌ని హెచ్చరించారు. అమెరికా విధించిన ఆంక్షలు, సొంత దేశంలో ఆందోళనలతో ఇరాన్ ఉక్కిరిబిక్కిరి అవుతున్నట్లు తనకు సమాచారం ఉందని ట్రంప్ తెలిపారు. దీంతో ఇరాన్‌కు చర్చలకు రావాల్సిన తప్పనిసరి పరిస్థితులు ఏర్పడ్డాయని అభిప్రాయపడ్డారు. చర్చలు జరపడానికి తాను సిద్ధంగానే ఉన్నానన్నారు. అయితే అణ్వస్త్ర నిషేధం, ఆందోళనకారులను చంపబోమని హామీ ఇస్తేనే అది సాధ్యమవుతుందని తెలిపారు. ఇక నిర్ణయం ఇరాన్ చేతుల్లోనే ఉందని వ్యాఖ్యానించారు. ఇరాన్‌తో ఘర్షణ వాతావరణ తలెత్తిన నాటి నుంచి అమెరికా ఆంక్షలు విధిస్తూ వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా జనరల్ సులేమానీ హత్యతో ఇరు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. ఈ నేపథ్యంలో ఇరాన్ ప్రతీకార దాడులకు పాల్పడంతో అమెరికా ఆంక్షల్ని మరింత కఠినతరం చేసింది. అలాగే ఇరు దేశాల మధ్య ఘర్షణ వాతావరణం తలెత్తిన తరుణంలో పొరపాటున గతవారం ఇరాన్ ఉక్రెయిన్ విమానాన్ని కూల్చింది. దీంతో సొంత దేశానికి చెందిన 83మంది పౌరుల్ని కోల్పోయింది. దీంతో ప్రభుత్వ తీరుకు నిరసనగా దేశంలో అక్కడక్కడా ఆందోళనలు జరుగుతున్నట్లు సమాచారం.

# కానిస్టేబుల్ కుటుంబానికి రూ.7,98,320 చెక్కు అందజేత



హైదరాబాద్, జనవరి 13: రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ సయ్యద్ మునవర్ బైక్‌పై డ్యూటీకి వెళుతుండగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మునవర్ కుటుంబానికి రాచకొండ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సీపీ మహేశ్ భగవత్ రూ. 7,98,320 చెక్కును అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ(అడ్మినిస్ట్రేషన్) శిల్పవల్లి, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు సీహెచ్ భద్రారెడ్డి, జి. కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# సొంత ప్రయోజనాల కోసమే..

### – రాష్ట్రం కోసం భేటీ అవ్వడం లేదు
### – ఇరు రాష్ట్రాల సీఎంల భేటీపై బీజేపీ నేత ప్రభాకర్

హైదరాబాద్, జనవరి13(ఆర్ఎన్ఎ) : ఏపీ సీఎం జగన్, తెలంగాణ సీఎం కేసీఆర్ లు రాష్ట్రం కోసం భేటీ అవ్వడం లేదని, సొంత ప్రయోజనాల కోసమే భేటీ అవుతున్నారని బీజేపీ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ ప్రభాకర్ ఆరోపించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. జగన్, కేసీఆర్‌ల భేటీ పై స్పందించిన ఎన్వీఎస్.. ఇద్దరు ముఖ్యమంత్రులు ఎందుకు భేటీ అవుతున్నారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రప్రయోజనాల కోసమే భేటీ అవుతుంటే.. జగన్ అక్రమాస్తుల కేసులో మంత్రిగా ఉన్న సబిత ఇంద్రారెడ్డి కేబినెట్ లో ఎలా కొనసాగుతారని ప్రశ్నించారు. రాష్ట్రంలో బీజేపీ ఎక్కడ ఉందన్న మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డారు. నిజామాబాద్ లో కవితను, కరీంనగర్ లో వినోద్ ను అడిగితే బీజేపీ ఎక్కడుందో చెప్తారని అన్నారు.

# ఎన్నార్సీ ఆందోళనలపై కాంగ్రెస్ నేతృత్వంలో విపక్షాలు భేటీ

### మమతా, మాయావతి, ఆప్ నేతలు గైర్హాజరు

న్యూఢిల్లీ,జనవరి13(ఆర్ఎన్ఎ): పౌరసత్వ చట్టం, ఎన్నార్సీపై ఆందోళనలు జరుగుతున్న నేపథ్యంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై కాంగ్రెస్ నేతృత్వంలో ప్రతిపక్ష పార్టీల నేతలు సోమవారం ఢిల్లీలో భేటీ అయ్యారు. అయితే ఈ భేటీకి పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ, బహుజన్ సమాజ్ పార్టీ అధినేత్రి మాయావతి, ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు హాజరుకాలేదు. ప్రతిపక్షాల ఐక్యత చాటే ఉద్దేశంతో పిలుపునిచ్చిన ఈ సమావేశానికి కీలక నేతలు దూరంగా ఉండటం గమనార్హం.

ఇటీవల కార్మిక సంఘాలు చేపట్టిన బంద్‌లో తృణమూల్ కాంగ్రెస్, వామపక్ష కార్యకర్తల మధ్య ఉద్రిక్త ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఈ ఘర్షణలపై అసహనంగా ఉన్న తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీ ప్రతిపక్షాల సమావేశానికి తాను హాజరుకావట్లేదని స్పష్టం చేశారు. సీఏఏ, ఎన్నార్సీకి వ్యతిరేకంగా ముందు నేనే ఉద్యమం ప్రారంభించాను. అయితే సీఏఏ-ఎన్నార్సీ పేరుతో కాంగ్రెస్, వామపక్షాలు ఉద్యమానికి బదులుగా విధ్వంసం సృష్టిస్తున్నాయి. వారి ద్వంద్వ సిద్ధాంతాలను మేం ఎప్పటికీ సహించబోం. విపక్ష భేటీకి హాజరయ్యే ప్రసక్తే లేదు' అని దీదీ గట్టిగా చెప్పారు.

బీఎస్పీ అధ్యక్షురాలు మాయావతి కూడా సమావేశానికి దూరంగా ఉంటున్నట్లు ప్రకటించారు. గతేడాది సెప్టెంబరులో రాజస్థాన్‌లో బీఎస్పీకి చెందిన ఆరుగురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అప్పటి నుంచి రెండు పార్టీల మధ్య పొసగడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో తాను కాంగ్రెస్ అధ్యక్షతన జరిగే సమావేశానికి హాజరైతే అది రాజస్థాన్‌లోని పార్టీ కార్యకర్తలను నిరుత్సాహపరుస్తుందని మాయావతి ట్విటర్ వేదికగా పేర్కొన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ కూడా ఈ సమావేశానికి హాజరుకావట్లేదు. భేటీ గురించి తమకు ఎలాంటి అధికారిక సమాచారం లేదని, అందుకే తాము దూరంగా ఉంటున్నామని ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ తెలిపారు. కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ నేతృత్వంలో జరిగిన సమావేశంలో ఎన్ఆర్సీకి వ్యతిరేకంగా సంఘటితంగా పోరాటాలు చేయాలని నిర్ణయించారు.

# భైంసాలో అర్ధరాత్రి అలజడి

### రెండు వర్గాల మధ్య ఘర్షణ
### ఇండ్లు, విహనాలకు నిప్పు

నిర్మల్,జనవకి13,(ఆర్ఎన్ఎ): భైంసా పట్టణంలో ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత అలజడి రేగింది. రెండు వర్గాల మధ్య తీవ్ర ఘర్షణ చోటు చేసుకుంది. ఈఘటనలో వాహనాలు, ఇళ్లు ధ్వంసమయ్యాయి. అల్లర్లు జరగకుండా పోలీసులు, జిల్లా యంత్రాంగం వెంటనే అప్రమత్తమయింది. నిర్మల్ జిల్లా కలెక్టర్, ఎస్పీ భైంసాలో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. వివరాల్లోకి వెళితే, ఆదివారం పొద్దుపోయాక ఓ యువకుడు ద్విచక్రవాహనంపై స్పీడుగా వెళుతుండగా కొర్బా వీధిలో స్థానిక యువకులు అతడిని ఆపి మెల్లగా వెళ్లాల్సిందిగా సూచించారు. దీంతో ఆ యువకుడు తన వర్గానికి చెందిన సుమారు 500 మంది యువకులను వెంట తీసుకుని వచ్చి స్థానికంగా విధ్వంసం సృష్టించాడు. ఇళ్ల ముందు నిలిపిఉంచిన బైక్‌లు,ఆటోలకు నిప్పంటించారు. పలువురు ఇళ్లపై దాడి చేశారు. ఈఘటనలో 20మందికిపైగా గాయపడ్డారు. విషయం తెలిసిన వెంటనే నిర్మల్ జిల్లా కలెక్టర్ ప్రశాంతి భైంసా చేరుకుని బాధిత కుటుంబాలతో మాట్లాడారు.

స్థానికులను ఘర్షణకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితులకు ప్రభుత్వం తరపున సహాయం అందిస్తామని హామి ఇచ్చారు. ఘర్షణలో 16 ఇండ్లు, 23 ద్విచక్రవాహనాలు, నాలుగు ఆటోలు దగ్ధమైనట్లు స్థానికులు తెలిపారు. దాడిలో ఇరువర్గాలకు చెందిన వారితో పాటు పోలీసులకు కూడా గాయాలయ్యాయి. మళ్లీ ఘర్షణలు తలెత్తకుండా ఎస్పీ శశిధర్ రాజు నేతృత్వంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను, పోలీసులను కలెక్టర్ పరామర్శించారు. ఘర్షణకు కారణమైన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీకి ఆదేశాలు జారీ చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఇంటర్ నెట్ సేవలు నిలిపివేశారు.

# భైంసాలో అదపులో పరిస్థితి

### ప్రత్యక్షంగా పర్యవేక్షించిన కలెక్టర్

భైంసా,జనవరి13(ఆర్ఎన్ఎ): నిర్మల్ జిల్లా భైంసాలో పరిస్థితి అదుపులో ఉంది. తాజాగా అక్కడ ఎస్పీ శశిధర్ రాజు ఆధ్వర్యంలో ప్రత్యేక బదందోబస్తు ఏర్పాటు చేశారు. ఆయన ఎప్పటికప్పుడు పరస్థితిని సమీక్షిస్తున్నారు. అలాగే కలెక్టర్ ప్రశాంతి కూడా అక్కడ పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. ఘర్షణకు కారణమైన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీకి ఆదేశాలు జారీ చేశారు. నిర్మల్ జిల్లాలోని భైంసా పట్టణంలో రెండు వర్గాల మధ్య తీవ్ర ఘర్షణ చోటు చేసుకుంది. ఆదివారం రాత్రి ఓ యువకుడు ద్విచక్రవాహనంపై స్పీడుగా వెళుతుండగా కొర్బా వీధిలో స్థానిక యువకులు అతడిని ఆపి మెల్లగా వెళ్లాల్సిందిగా సూచించారు. దీంతో ఆ యువకుడు తన వర్గానికి చెందిన సుమారు 500 మంది యువకులను వెంట తీసుకుని వచ్చి స్థానికంగా విధ్వంసం సృష్టించాడు. ఉదయం భైంసా చేరుకున్న నిర్మల్ జిల్లా కలెక్టర్ ప్రశాంతి విచారణ చేపట్టారు. స్థానికులను ఘర్షణకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితులకు ప్రభుత్వం తరపున సహాయం అందిస్తామని హామి ఇచ్చారు. ఘర్షణలో 16 ఇండ్లు, 23 ద్విచక్రవాహనాలు, నాలుగు ఆటోలు దగ్ధమైనట్లు స్థానికులు తెలిపారు. దాడిలో ఇరువర్గాలకు చెందిన వారితో పాటు పోలీసులకు కూడా గాయాలయ్యాయి. మళ్లీ ఘర్షణలు తలెత్తకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను, పోలీసులను కలెక్టర్ పరామర్శించారు. ఘర్షణకు కారణమైన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీకి ఆదేశాలు జారీ చేశారు. ఆదివారం అర్ధ రాత్రి అల్లర్లు చోటుచేసుకోవడంతో ఎస్పి తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని అల్లర్లను అదుపులోకి తీసుకొచ్చారు. రెండు వర్గాల మధ్య తీవ్ర స్థాయిలో ఘర్షణలో చోటుచేసుకోవడంతో స్థానిక సిఐ, ఎస్ఐ సిబ్బంది కలిసి ఇరువర్గాలను చెదరగొట్టారు. ఈ ఘర్షణలో పలువరు పోలీసులు, ఇరువర్గాల యువకులు కూడా తీవ్రంగా గాయపడ్డారు. ఎస్పి శశిధర్ రాజు ఘటనా స్థలానికి అల్లర్లను అదుపులోకి తీసుకొచ్చారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఇంటర్ నెట్ సేవలు నిలిపివేశారు.




నిర్మల్ జిల్లా భైంసాలో అల్లర్ల నేపథ్యంలో అక్కడ పర్యటించిన కలెక్టర్ ప్రశాంతి

## చరిత్రలో నేటినిజం



కం॥ శోభిత సుగుణై చెలగుచు
ప్రాభవ మెప్పంగ చిత్ర రంగము లోనన్
'శోభను' వెలుగొందె కమల
నాభుని దయతో వినూత్న నక్షత్రమ్మై!!

(జనవరి 14 నటుడు 'శోభన్‌బాబు' పుట్టిన రోజు..)

–రాధశ్రీ
సెల్: 9494481210



# ఇరాక్ దాడిని ఖండించిన అమెరికా

వాషింగ్టన్, జనవరి13(ఆర్ఎన్ఎ): : ఇరాక్‌లో అమెరికా సైనికులు ఉన్న స్థావరాలపై ఆదివారం జరిగిన దాడిని అగ్రరాజ్యం తీవ్రంగా ఖండించింది. తాజా చర్య పట్ల అమెరికా విదేశాంగమంత్రి మైక్ పాంపియో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడి వెనక ఉన్న వారిని వీలైనంత త్వరగా పట్టుకోవాలని ఇరాక్ ప్రభుత్వాన్ని కోరారు. ఇరాక్ ప్రభుత్వానికి విధేయులుగా లేని కొంతమంది ఆ దేశ సార్వభౌమత్వంపై తరచూ దాడి చేస్తున్నారని.. దీనికి స్వస్తి పలకాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. పరోక్షంగా ఇరాక్‌లోని ప్రభుత్వ వ్యతిరేకులే ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు.

# పబ్‌లో అశ్లీల నృత్యాలు–పోలీసులు దాడి

హైదరాబాద్,జనవరి13(ఆర్ఎన్ఎ): హైదరాబాద్ జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 10లోని టాట్ పబ్‌పై పోలీసులు దాడులు నిర్వహించారు. అశ్లీల నృత్యాలు జరగుతున్నాయనే సమాచారంతో ఆదివారం అర్ధరాత్రి పశ్చిమ మండల టాస్క్‌ఫోర్స్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ పోలీసులతో పాటు ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ అధికారులు సంయుక్తంగా ఏకకాలంలో దాడులు చేశారు. ఓ ప్రైవేటు సంస్థ ఈ పబ్‌లో ప్రత్యేకంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దాడుల సమయంలో యువతీయువకులు ఉన్నప్పటికీ ఎలాంటి అశ్లీల నృత్యాలు కనిపించలేదని పోలీసులు ప్రాథమికంగా తెలిపారు. అయితే కార్యక్రమానికి వచ్చిన వారి వివరాలను గుర్తింపు పత్రాలను సరిపోల్చి చూశారు. వీరిలో కొంతమంది యువతులను అదుపులోకి తీసుకుని ప్రైవేటు బస్సులో జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పార్టీలో మైనర్లు ఎవరైనా ఉన్నారా? అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు.

# ‘అన్నమే మనిషికి ప్రాణం’

వేసవి తాపానికి తల్లడిల్లిన నేలతల్లి తొలకరికి పులకరిస్తుంది. మధురమైన మట్టి వాసనలు వెదజల్లుతుంది. 'ఒక్కజల్లు కురిసిందా, ఇక రెక్కలార్చుకున్నట్లే' అని సినారె చెప్పినట్లు పరిమళభరితమైన ఆవిర్లతో అవని ఆనందభరితమవుతుంది. పైరు సృష్టికి అదే ప్రాతిపదిక. 'బీటవారిన పచ్చని పంటకు ప్రాణం పోయాలని సమయోత్తమవుతుంది. విత్తును మొక్కను చేయాలని ఆరాటపడుతుంది. 'అన్నమే మనిషికి ప్రాణం' అంది వేదం. భూమాత సకల జీవులకు ప్రాణదాత. మనిషి మూలాలు వెతకాలంటే– 'మట్టి లోతును ముట్టి చూడక మూలం ఎట్లా తెలుస్తుంది?' అని కవులు నిలదీశారు. కృష్ణుడు మన్ను తిన్నాడని యశోదమ్మకు కోపం వచ్చింది. 'మన్ను ఏటికి భక్షించెదవు? మన్నే ఏల? మరి పదార్థము లేదే?... మట్టి తప్ప మనింట్లో తినడానికి ఏం లేవా?' అని అడిగింది. వెంటనే కృష్ణుడు 'అమ్మా! మన్ను తినంగ నే శిశువునో ఆకొంటినో వెర్రినో' అని బుకాయించాడుగాని, మట్టి అంటే కృష్ణుడికి చాలా ఇష్టమని భాగవతం స్పష్టంగా చెబుతోంది. కాబట్టి ఆయన సత్యభామా సమేతుడై వచ్చి తనను వధం చినప్పుడు 'ఇల్లలుం కిటి (వరాహం)యైన కాలమున...' అని చెప్పుకొంటావుకదా, 'నిన్నుం తలంచి యైనను నన్నుం కృపన్ కావదే!' అంటూ నరకుడు తల్లిని దెప్పిపొడిచాడు– భాగవతంలో. భూదేవిపట్ల శ్రీకృష్ణుడికి గల ఆపేక్షకు వ్యాఖ్యాతలు మరో అందమైన సాక్ష్యాన్ని ప్రవేశపెట్టారు. బాల్యంలో కృష్ణుడు ఆటలాడుతూ మట్టినేలపై దొర్లి ఒంటినిండా దుమ్ము పులుముకొన్నాడు. 'తనువున అంటిన ధరణీ పరాగంబు పూసిన నెరిభూతి పూతకాగ...' దేహమంతటా విభూతి పూసుకొన్న పరమశివుడి మాదిరిగా పోతనకు దర్శనం ఇచ్చాడు కాని, 'ఆ పార్థుడం భార్యాపై ప్రేమతో...' అన్నారు. భూదేవిని భారతదేశం దైవస్వరూపంగా విశ్వసించింది. అమ్మగా ఆరాధించింది. నీరు నింగి నిప్పు గాలి నేల... అంటూ పంచభూతాల్లో ఒకటిగా కొలిచింది. నేలనే నమ్ముకున్న రైతన్నలను భూమిపుత్రులుగా పిలిచింది. పరమ పావనమైన ఈ నేల అవతార మూర్తులకు జన్మనిచ్చింది. ప్రవక్తలను రూపొందించింది. వాల్మీకి వ్యాస కాళిదాసాది మహాకవులను ఈ జాతికి కానుక చేసింది. ఈ నేల, పవిత్రత విషయంలో నిశితమైన దర్భ... సంపద విషయంలో రత్నగర్భ! భగవంతుణ్ని ఉద్దేశించి విశ్వనాథ 'నీవే దైవమవు నేను కర్షకుడ తండ్రీ నిన్ను ధ్యానించెదన్' అని ఊరుకోలేదు. 'నీవే భూమివి నేను కర్షకుడ తండ్రీ నిన్ను పండించెదన్' అన్నారు 'మాస్వామి'లో. తన స్తన్యాన్ని జీవుల నోటికి అందించడమే భూమికి సార్థక్యం. దానికోసం నేలతల్లి ఎదురుచూస్తుంది. 'పుడమి ఎదురు చూస్తోంది పథికుల తొక్కిడి కోసం... పొలం ఎదురుచూస్తోంది దుక్కి దున్నడం కోసం' అన్నారు కవులు. అది మాతృస్వభావం. పైరుకు జన్మనివ్వడం సృష్టి దానికోసం సారాన్ని సంతరించుకోవడం, లేత కంకుల్లో తియ్యని పాలు నింపడం స్థితి. జీవుల మృతదేహాలతో సహా తిరిగి సమస్త వ్యర్థాలను తనలో లీనం చేసుకోవడం లయం. ఆ మూడింటినీ సక్రమంగా నిర్వహించడం భూమి లక్షణం. ఆమెను జగన్మాతగా 'పృథివీ సూక్తం' వర్ణించడంలోని రహస్యం అదే. అలాంటి పరమాద్భుత శాశ్వత స్వరూపాన్ని మనిషి తన సొత్తులా భావిస్తూ యజమానిలా వ్యవహరిస్తాడు. 'భూమి నాదియన్న భూమి ఫక్కున నవ్వు' అని వేమన యోగి పరిహసించింది– ఆ అవివేకాన్నే! 'ధారుణి రాజ్య సంపద మదంబున' మనిషి విర్రవీగినప్పుడూ భూమి అలాగే నవ్వుకుంటుంది. సహనానికి నేలతల్లి పెట్టింది పేరు. సహనశీలం గలవారిని భూదేవితో పోలుస్తారు. కుంతీదేవి గురించి చెబుతూ ద్రౌపది 'మాయత్త పృథ్వీసమాన' అంటుంది. తనపట్ల ఎంత అమర్యాదకరంగా ప్రవర్తించినా మనిషిని క్షమించడం భూమి సహజ లక్షణం. భర్తపట్ల అదే ఓరిమిని చూపించే భార్యను 'క్షమయా ధరిత్రీ' అన్నారు. అమెరికాలోని అరిజోనా విశ్వవిద్యాలయ పరిశోధకులు మట్టికి సంబంధించిన 'సరికొత్త' స్వభావాన్ని ఆవిష్కరించారు. 'మృత్తికాస్నానం' మట్టి ఔషధ విలువలు భారతీయులకు ఏనాడో తెలియడం దానికి కారణం.

నేటి నిజం
మంగళవారం 14-1-2020

## తెలంగాణ పందెం కోళ్లతో భారీగా ఆదాయం

హైదరాబాద్,జనవరి13(ఆర్ఎన్ఎ): సంక్రాంతి బరిలో తెలంగాణ కోళ్లు హల్‌చల్ చేస్తున్నాయి. ఇక్కడి కోళ్లకు గిరాకీ ఉండడంతో కోళ్లను పెంచిన వారు దండిగా సంపాదిస్తున్నారు. నల్లగొండ,వరంగల్ తదితర ప్రాంతాల నుంచి పందెంకోళ్లను కొనుక్కుని పోతున్నారు. అనేక కుటుంబాల వారు సుమారు 30 ఏళ్ల నుంచి ఇక్కడ పందెం కోళ్లను పెంచుతున్నారు. గతంలో స్థానికులు ఇక్కడ పందేలు ఆడేవారని, పోలీసుల దాడులు పెరగడంతోపాటు ఆర్థికంగా నష్టపోతుండడంతో వాటిని పక్కనపెట్టేశారు. ఒక్కో కోడి రూ.2,500 నుంచి రూ.10వేల వరకు ధర పలుకుతుందని పెంపకందారులు చెబుతున్నారు. వీటిల్లో పెట్టమర, నెమలి, కాకి డేగ, డేగ, రసంగి, పింగళి, పర్ల, పచ్చకాకి వంటి అనేక రకాల పందెం కోళ్లు ఉండగా ఇందులో ఎక్కువగా కాకి డేగ, పెట్టమర, రసంగి, పచ్చకాకి రకాలను మాత్రమే ఇక్కడ పెంచుతున్నారు. రంగు, రకం, బరువును బట్టి ధర పలుకుతుంది. వీటి పెంపకానికి పెట్టుబడి భారీగానే ఉంటుంది. రాగులు, సద్దలు, బాదం పలుకులు, కోడి గుడ్లు ఇలా మొత్తం ఒక్కో కోడికి ఏడాదికి రూ.రెండు వేలకు పైగానే ఖర్చు పెడతామని పెంపకందారులు చెబుతున్నారు. ఇలా బలవర్ధకమైన ఆహారంతో ఏడాదిలో 3 నుంచి 4 కిలోల బరువు వచ్చేలా చూస్తారు. బరువు ఇంతకు తక్కువైనా, ఎక్కువైనా అవి పందేలకు పనికిరావు. కొన్ని కోళ్లు పెరిగిన తర్వాత రోగాల బారిన పడి చనిపోతాయి. కోళ్ల పెంపకం ఇక్కడి వారికి ఉపాధిగా మారింది. చెరుకు కొట్టే పనులకు ఆంధ్రా ప్రాంతానికి వెళ్లిన ఇక్కడి కూలీలు పందెం కోళ్లను గ్రామానికి తెచ్చుకున్నారు. వలసకు వెళ్లగా ఇంటి వద్ద ఉన్న వారు ఈ కోళ్ల పెంపకాన్ని వ్యాపకంగా చేసుకొని దీనిని వ్యాపారంగా చేసుకుని డబ్బులు సంపాదించుకుంటారు. సంక్రాంతి సందర్భంగా ఏటా ఈ గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో పందెం కోళ్లు ఆంధ్రా ప్రాంతానికి తరలుతాయి. ఒక్క పండుగ రోజుల్లోనే కాకుండా ఇతర పండుగలు, సాధారణ రోజుల్లోనూ ఆంధ్రా నుంచే పందెం రాయుళు వచ్చి ఇక్కడి కోళ్లను కొనుగోలు చేస్తారు. ఒక్కో పందెం కోడి పెట్ట ఏడాదికి నాలుగు ఈతలలో అనేక గుడ్లు పెట్టినా.. అందులో 20 నుంచి 30 గుడ్లు పిల్లలుగా మారుతున్నాయి. వాటిని తిరిగి పొదిగిస్తున్నారు.

## భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలి

హైదరాబాద్,జనవరి13(ఆర్ఎన్ఎ): భవన నిర్మాణ రంగం కార్మికుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలని సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. ఈ రంగంలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని అన్నారు.తెలంగాణ రాష్ట్రం లో 20 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు 18 రకాల విభాగాల్లో పని చేస్తున్నారని తెలిపారు. అందులో 8 లక్షల మంది కార్మికుల పేర్లు మాత్రమే సంక్షేమ బోర్డులో నమోదై ఉన్నాయని చెప్పారు. మరికొంత మంది వలసలు పోతు న్నారన్నారన్నారు. అడ్డాల ఏర్పాటు, ఆయా ప్రాంతాల్లో మౌ లిక వసతులు కల్పించాల్సిన లేబర్ శాఖ అధికారులు చోద్యం చేస్తున్నారని విమర్శించారు. సంక్షేమ బోర్డు ద్వారా కార్మికు లకు గుర్తింపు కార్డులివ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. పెట్టుబడిదారులు, బడా వ్యాపారులకు రాయితీలు ఇస్తున్న ప్రభుత్వం కార్మికులకు మాత్రం కూలి పెంపు, రుణాలివ్వడం లేదన్నారు.

ఇసుక పాలసీపై స్పష్టమైన వైఖరి ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇసుక దొరక్క పనులు లేక భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల పోషణ భారమై అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో సెస్ ద్వారా సంక్షేమ బోర్డులో ఉన్న నిధులు కార్మి కుల సంక్షేమానికి ఖర్చు చేయకుండా ఇతర రంగాలకు మళ్లించడం సరికాదన్నారు.

## ప్రజల సమస్యలను పరిష్కరించాలి: తమ్మినేని

హైదరాబాద్,జనవరి13(ఆర్ఎన్ఎ): అనేక సమస్యలు గ్రామాల్లో కొట్టుమిట్టాడుతున్నాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. ఇటీవలి కాలంలో అనేక సమస్యలు ఉన్నా వాటిని సిఎం కెసిఆర్ పట్టించుకోవడం లేదన్నారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత సమస్యలుండవని చెప్పిన సిఎం కెసిఆర్ ప్రజల సమస్యల విషయంలో ఎలాంటి చొరవ తీసుకోవడం లేదన్నారు. ప్రజలకు అన్యాయం జరిగే చోట ప్రజలను చైతన్యవంతులుగా చేసేందుకు సీపీఎం సిద్ధంగా ఉంటుందన్నారు. ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలను విస్మరించి, ప్రజలతో ఓట్లు వేయించుకొని పోలీసులను గుప్పిట్లో పెట్టుకొని ప్రభుత్వ పాలన కొనసాగిస్తున్నారన్నారు. రైతుల సమస్యల్లో పోలీసులు ఎందుకు జోక్యం చేసుకుంటున్నారని ప్రశ్నించారు. భూములు కోల్పోయిన రైతులకు పరిహారం చెల్లించి నిరంతరంగా సాగునీటినందించాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి పేరుతో అనేక ప్రాజెక్టులను పునరాకృతి చేపట్టి వేలకోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. భూములు కోల్పోయిన రైతులకు భూసేకరణ చట్టం ప్రకారం నష్ట పరిహారం చెల్లించాలన్నారు. అవసరం లేనిచోట వేలకోట్లతో రిజర్వాయర్‌లు నిర్మిస్తున్నారన్నారు.

అంచనాలు పెంచి రాజకీయ నాయకులు, గుత్తేదారులు తమ జేబులు నింపుకొంటున్నారని తమ్మినేని వీరభద్రం ఆరోపించారు. సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ప్రధాన ఉద్దేశమన్నారు. ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టులు రైతులకు ఉపయోగపడేలా జరగాలన్నారు.కేవలం సీట్లు తమకుంటే చాలు అన్నట్లు ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు.

## మున్సిపల్ ఎన్నికలపై అధికారుల నజర్

మద్యం,డబ్బు ప్రవాహం లేకుండా ప్రత్యేక బృందాలు

కామారెడ్డి,జనవరి 13(ఆర్ఎన్ఎ): పురపాలిక ఎన్నికల్లో నిఘాను కట్టుదిట్టంచేశారు. ప్రలోభాలకు గురిచేయకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ మూడు మున్సిపాలిటీలకు ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ప్రతి మున్సిపాలిటీ పరిధిలో ఒక ఫ్లయింగ్ స్కాడ్‌తో పాటు ఒక ఎస్ఎస్ బృందా న్ని తనిఖీల కోసం ఏర్పాటు చేశారు. ఓటర్లను మద్యం, డబ్బులు ప్రభావితం చేయకుండా ఉండేందుకు అడుగడుగునా తనిఖీలు ప్రారంభించారు. నామినేషన్లు వేయడం పూర్తి కావడంతో అధికారులు తనిఖీలను ముమ్మరం చేశారు.మున్సిపాలిటీలకు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే దారుల్లో ఎస్ఎస్‌టీలను ఏర్పాటు చేసి అనుక్షణం తనిఖీ లు చేస్తున్నారు. ఫ్లయింగ్ స్కాడ్ బృందంలో తహసీల్దార్‌తో పాటు ఏఎస్సై స్థాయి అధికారి ఇద్దరు పోలీసులు మరో వీడియోగ్రాఫర్ ఉంటున్నారు. ప్రతి తనిఖీని వీడియో తీయడం ద్వారా పారదర్శకతను పాటిస్తున్నారు.దీనికి తోడు మున్సిపాలిటిలోకి ప్రవేశించే ప్రధాన రహదారుల్లో ఎస్ఎస్ బృందాలను ఏర్పాటు చేసి అన్ని రకాల వాహనాలను తనిఖీ చేస్తున్నారు.

కామారెడ్డి జిల్లాలో పురు పోరులో అక్రమాలను నియంత్రించడానికి మూడు ఫ్లయింగ్ స్కాడ్, మరో మూడు ఎస్ఎస్ బృందాలను ఏర్పాటు చేశారు. ఎల్లారెడ్డి, కామారెడ్డి, బాన్సువాడలో ఈ బృందాలు విస్తృతంగా పర్యటించి అనుమానాస్పదంగా ఉన్న వారిని తనిఖీ చేస్తున్నాయి. ఆయా వార్డుల్లో జరుగుతున్న ప్రచారాన్ని ఈ బృందాలు నిశితంగా పరిశీలిస్తున్నాయి. వీటితో పాటు స్టాటిస్టికల్ సర్వేలెన్స్ బృందాలు మూడు పురపాలక సంఘాల్లో ప్రత్యేక తనిఖీలు చేస్తున్నాయి. కామారెడ్డిలోని నిజాంసాగర్ రహదారి, నిజామాబాద్ రహదారి, సిరిసిల్ల రహదారి, హైదరాబాద్ రహదారులపై ప్రత్యేకంగా చెక్ పోస్టులు ఏర్పాటు చేసి రాత్రింబవళ్లు తనిఖీలు చేస్తున్నారు. ఎల్లారెడ్డిలో మెదక్ రహదారి, నిజాం సాగర్ రహదారి, కామారెడ్డి రహదారుల్లో తనిఖీలు చేస్తున్నారు.

# వ్యవసాయ ప్రధాన పండగ

హైదరాబాద్, జనవరి 13: వ్యవసాయంతో ముడిపడిన నాలుగు రోజుల పండుగ సంక్రాంతి. పాడిపంటలకు, మనుషులకు ఉన్న అనుబంధాన్ని తెలియజేస్తుంది. పంటలు చేతికొచ్చిన వేళ.. ప్రతి పల్లె మురిసిపోతుంది. ఇళ్ల ముందు రంగవల్లులు, ఇంటి లోపల పిండివంటలు, ఆకాశంలో గాలిపటాలు, బసవన్నల ఆటలు, హరిదాసుల పాటలు.. సంక్రాంతి సంరంభం అంతాఇంతా కాదు. సంక్రాంతి సంబరం నాలుగు రోజుల పాటు కొనసాగుతుంది. తొలిరోజు భోగి, రెండో రోజు మకర సంక్రాంతి, మూడో రోజు కనుమ, నాలుగో రోజు ముక్కనుమ గా జరుపుకుంటారు. మొదటి రోజున భోగి. శ్రీ రంగనాథుడు గోదాదేవిని వివాహం చేసుకుని భోగభాగ్యాలు ప్రసాదించినందున 'భోగి' ఏర్పడిందనేది ప్రసిద్ధం. భోగి నాడు తెల్లవారుజామునే భోగిపిడకలతో మంటలు వేసి.. ఇంట్లోని పనికిరాని సామాన్లు ఆ మంటలో వేస్తారు. పాతపీడలు తొలగిపోయి నూతన త్వానికి స్వాగతం పలకడం ఇందులోని అంతరార్థం. అదేరోజు సాయంత్రం పిల్లలకు భోగి పండ్లు పోస్తారు. విష్ణుమూర్తికి ప్రీతికరమైన రేగుపళ్లను తలపై నుంచి పోయడం ద్వారా చిన్నారులకు శ్రీమన్నారాయణుడి అనుగ్రహం లభిస్తుందని విశ్వసిస్తారు. సంక్రాంతి పండుగ రైతన్నకు సంబంధించిన దిగా గుర్తించాలి. సత్యనిష్ఠ మానవ ధర్మంగా ఉండాలి. మానవులు తమ ధర్మం ఆచరించాలని ఆర్షవాక్కు. ఎలాంటి వాయిదాలకూ ఆస్కారం ఇవ్వకుండా దైవ, ధర్మకార్యాలు ఆచరించాలి. రెండో రోజు సంక్రాంతి. ప్రతి లోగిలి ధాన్యరాసులతో తులతూగాలని కోరుకునే పండుగ ఇది. కొన్ని ప్రాంతాల్లో గౌరీదేవిని పూజించి పసుపు, కుంకుమలు ముత్తైదువులకు ఇచ్చే సంప్రదాయం ఉంది. ఈ రోజున ప్రతి లోగిలి ముగ్గులతో కళకళలాడుతుంది. తమ ఇంట్లో పాడిపంటలు సమృద్ధిగా కొలువుదీరాలని కోరుతూ పాలు పొంగిస్తుంటారు. ఇంటి లోపల ప్రధాన ద్వారానికి ఎదుట ఆవు పిడకలు పేర్చి.. వాటిపై మట్టి పాత్రలో పాలు తీసుకుని ఉంచుతారు. పాలు పొంగిన తర్వాత.. ఆ పాలతో పాయసం చేసుకుని భగవంతు నికి నివేదన చేస్తారు. మూడో రోజైన కనుమ కర్షకుల పండుగ. పశువుల కొట్టాలను శుభ్రం చేస్తారు. పశువుల ను అందంగా అలంకరించి పూజిస్తారు. పశువుల పాకలోనే పొంగలి వండి భగవంతుడికి నైవేద్యంగా సమర్పిస్తారు. అనంతరం ఆ పొంగలిని పొలాల్లో చల్లుతారు. ఇలా చేస్తే.. పంటలు బాగా పండుతాయని నమ్ముతారు. కనుమ మర్నాడు ముక్కనుమ జరుపుకుంటారు. ఈ రోజున కొత్తగా పెళ్లి అయిన మహిళలు 'సావిత్రి గౌరి వ్రతం ఆచరిస్తారు. అంటే బొమ్మల నోము పడతారు. ముక్కనుమ నాడు సావిత్రి గౌరి వ్రతం ఆచరించే మహిళలకు సౌభాగ్యం కలుగుతుందని విశ్వసిస్తారు. ఉత్తరాయణ పుణ్య కాలం మొదలయ్యేది సంక్రాంతి నుంచే...సూర్యుడు మకరరాశిలో ప్రవేశించడంతోనే మకర సంక్రాంతి అంటారు. ఇక్కడి నుంచే ఉత్తరాయణ పుణ్యకాలం ప్రవేశిస్తుంది. సరతి చరతీతి సూర్యః' అనగా సంచరించువాడు సూర్యుడు అనిఅర్థం. భాస్కరుని సంచారం రెండు విధాలుగా ఉంటుంది. ఒకటి ఉత్తరాయణం, రెండోది దక్షిణాయణం. మనకు ఒక సంవత్సరకాలం దేవతలకు ఒక్క రోజు. 'ఆయనే దక్షిణెళి రాత్రిః ఉత్తరేతు దివా భవేత' అంటే ఆరుమాసాల ఉత్తరాయణ కాలం దేవతలకు పగలు. దక్షిణాయణం రాత్రి. అంటే ఉత్తరాయణంలో దేవతలు సంచరిస్తారని ప్రతీతి. పగటి వేళ అయిన ఉత్తరాయణంలో దైవీశక్తులు మేల్కొని ఉంటాయి. పుణ్యకార్యాలు, దానధర్మాలకు అనువైన కాలమిది. భీష్మాచార్యులు కురుక్షేత్ర సంగ్రామంలో కుప్పకూలినా స్వచ్ఛంద మరణ వర ప్రభావంతో ఉత్తరాయణం వచ్చే వరకు ఊపిరి విడువలేదు. ఆయన కన్నుమూయడానికి ముందు ధర్మరాజుకు విష్ణుసహస్రనామాలు ఉపదేశించాడు. ధార్మిక చింతనకు ఉత్తరాయణం పుణ్యప్రదం అని చెప్పడానికి ఇది ఒక నిదర్శనం. పితృకార్యాలకూ ఉత్తరాయణం విశేషమైనది. ఈ కాలంలో మరణించిన వారికి పరమపదం కలుగుతుందని భీష్మాచారుల వారు చెప్పారు. నక్షత్రాలు ఇరవై ఏడు. ఒక్కో నక్షత్రానికి నాలుగు పాదాలు. తొమ్మిది పాదాలకు ఓ రాశి. అలా పన్నెండు రాశులు 108 పాదాలలో విస్తరించి ఉంటాయి. ఈ రాశుల గుండా సూర్యుని ప్రయాణం సాగుతుంది. సూర్యుడు ఒకరాశి నుంచి మరొక రాశికి మారడాన్ని సంక్రమణం అంటారు. ఇలా ఏడాదికి పన్నెండు సంక్రమణాలు వస్తాయి. వీటిలో మకర సంక్రమణం ఉత్కృష్టమైనది. మకర సంక్రమణంతో సూర్యుని గమనం ఉత్తర దిశగా సాగుతుంది. ఉత్తర దిక్కు మోక్షాన్ని సూచిస్తుంది. అందుచేతనే ఉత్తరాయణ పుణ్యకాలం మోక్ష సాధనకు అనువైనదంటారు పెద్దలు. మకర సంక్రమణం తర్వాత వాతావరణంలో స్పష్టమైన మార్పులు కనిపిస్తాయి. అప్పటి వరకు వణికించిన చలి మెల్లగా తగ్గుముఖం పడుతుంది. సమశీతోష్ణ స్థితి నెలకొంటుంది. ఇన్ని విశేషాలున్న ఉత్తరాయణంలో తెలుగువారికి అత్యంత ప్రియమైన సంక్రాంతి పండుగ మరో ప్రత్యేక ఆకర్షణ. ఈ పర్వదినం ఆచరణలో, తినే పదార్థాల వెనుక వైజ్ఞానికమైన ప్రాముఖ్యం కూడా ఉంది. ఈ కాలంలో శరీరానికి తగినంత వేడి, కొవ్వు అవసరం అవుతాయి. అందుకే నువ్వులు, బెల్లం,పిండివంటలు ఆరగిస్తారు. వీటి ద్వారా చలికాలంలో శారీరంలో కలిగిన మార్పులు సర్దుకుంటాయని గ్రహించి వీటన్నింటిని ఆచార రూపంలోకి తీసుకుని వచ్చారు. మన సంస్కృతిలో ప్రతి పండుగ సారాంశం ఇతరుల మేలు కోరడమే. పంటలు ఇళ్లకు చేరే కాలంలో వచ్చే సంక్రాంతి కూడా అలాంటిదే. రైతులు తమ పొలంలో పని చేసిన కూలీలకు, అవసరార్థులకు తోచినంత ధాన్యం ఆత్మీయంగా దానం చేస్తారు. ఈ సమయంలోనే ఊరూరా తిరిగే హరిదాసులు, గంగిరెద్దులవాళ్లు, బుడబుక్కలవాళ్లకూ ఎంతో కొంత సమర్పించుకుంటారు. ఇన్ని ప్రత్యేకతలు ఉన్న సంక్రాంతితో మొదలయ్యే ఉత్తరాయణ పుణ్యకాలం సమస్త మానవాళికి పుణ్యప్రదం.

# యధావిధిగా జాతీయ రహదారిపై రద్దీ

### టోల్‌గేట్ వద్ద తప్పని నిరీక్షణలు
### సరిపడా రవాణా వ్యవస్థ లేక అవస్థలు

నల్గొండ,జనవరి13(ఆర్ఎన్ఎ): సంక్రాంతి పండుగ సందర్భంగా హైదరాబాద్ నగరవాసులు గ్రామాల బాట పట్టారు. సంక్రాంతిని సొంతూళ్లలో జరుపుకునేందుకు సొంతవాహనాల్లో బయలుదేరారు. స్కూళ్లకు సెలవులు ప్రకటించడంతో అంతా గ్రామాలబాట పట్టారు. దీంతో హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ పెరిగింది. విజయవాడ వైపు వెళ్లే వాహనాల కారణంగా పతంగి టోల్‌గేట్ వద్ద రద్దీ నెలకొంది. సంక్రాంతి సెలవులు రావడంతో ఊళ్లకు వెళ్లే వారితో వాహనాల రద్దీ పెరిగింది. ఇకపోతేసంక్రాంతి పండగకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులతో బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు కిటకిటలాడుతున్నాయి. శుక్రవారం నుంచి విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించడంతో రద్దీ మరింత పెరిగింది. తెలంగాణ జిల్లాలకు , ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు టీఎస్ ఆర్టీసీ పేర్కొంది. డిమాండ్‌కు తగిన విధంగా బస్సులు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. చౌటుప్పల్ మండలం పంతంగి టోల్ ప్లాజా వద్ద భారీగా వాహనాల రద్దీ నెలకొంది. దీంతో పెద్దఎత్తున ట్రాఫిక్ జాం అయింది. నేషనల్ హైవేపై పంతంగి గ్రామం వద్ద టోల్ ప్లాజాను ఏర్పాటుచేశారు. దీంతో కిలోమీటర్ వరకు వాహనాలు నిలిచిపోయాయి. హైదరాబాద్‌లో స్థిరపడ్డ ఆంధ్రా ప్రాంత వాసులు మొత్తం ఈ టోల్‌గేట్ మీదుగానే వెళ్లాలి. దీంతో రహదారిపై వాహనాల రద్దీ పెరిగింది. శుక్రవారం నుంచి సంక్రాంతి పండుగ సెలవులు ఇవ్వడం, శనివారం రెండో శనివారం సెలవు కావడంతో ఇక పండుగకు సొంత ఊళ్ళకు పెద్దఎత్తున సొంత వాహనాల్లో తరలివెళుతున్నారు. దీంతో టోల్ ప్లాజా వద్ద ట్రాఫిక్ జాం అయింది.

వాహనాలు బారులు తీరడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. గంటలతరబడి ఇక్కడే నిలవాల్సిరావడంతో అసహనం వ్యక్తం చేశారు. నిర్వాహకులు సరిగా వ్యవహరించడం లేదన్నారు.

సికింద్రాబాద్ రైల్వే స్టేషన అయితే జనసంద్రమవుతోంది. బెర్త్ రిజర్వేషనలు ఎప్పుడో రిగ్రేట్‌కు చేరుకున్నాయి. దీంతో జనరల్ బోగీలోకి వెళ్లేందుకు ప్రయాణికులు సర్కస్ ఫీట్లు చేస్తున్నారు.

ఎంజీబీఎస్, జేబీఎస్ బస్టాండ్ల నుంచి ప్రత్యేక బస్సులు జిల్లాలకు వెళ్లినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. రద్దీ నేపథ్యంలో మరిన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటునట్లు అధికారులు తెలిపారు.

# కోటి ఎకరాల మాగాణమే తెలంగాణ లక్ష్యం

### కాళేశ్వరంతో మారుతున్న దశ
### కేసీఆర్ నిరంతర శ్రమతో వ్యవసాయానికి ఊతం: వేముల

నిజామాబాద్,జనవరి13(ఆర్ఎన్ఎ): తెలంగాణ వ్యాప్తంగా కోటి ఎకరాల బీడు భూములను సాగులోకి తెచ్చేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. కోటి ఎకరాల మాగాణి తెలంగాణ లక్ష్యంగా సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. పట్టణాల్లో కూడా అనేక పథకాలతో పేదల సంక్షేమంకొనసాగుతోందన్నారు. పట్టణాలు బాగా అభివృద్దిలోకి రావాలంటే పురపాలికల్లో టిఆర్ఎస్ గెలవాలన్నారు. రెబల్స్ అంతా వెనక్కి తగ్గుతున్నారని, టిఆర్ఎస్ గెలుపు ఖాయమని అన్నారు. అనేక పథకాలతో తెలంగాణ పురోగతిలో ఉందన్నారు. రైతులకు 24 గంటల విద్యుత్తు అందిస్తామని ఇచ్చిన హామీని నిలుపుకున్నామని అన్నారు. రూ. 13,500 కోట్ల వ్యయంతో కాళేశ్వర్ నీటిని తెస్తున్నామన్నారు. మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లి మీదుగా మిడ్ మానేరుకు నీరు వస్తుందని, అక్కడి నుంచి మల్లన్నసాగర్ వరకు నీరు తేవడానికి పనులు కొనసాగుతు న్నాయన్నారు. మిడ్ మానేరు నుంచి మల్లన్నసాగర్ 42 కి.మీ.ల దూరం ఉండగా అందులో 33 కి.మీ.ల దూరాన్ని రూ. 10 వేల కోట్లు వెచ్చింది సొరంగం తవ్వకం చేపడుతున్నామన్నారు. మల్లన్నసాగర్ నుంచి నల్గొండ, నిజాంసాగర్, కామారెడ్డి ప్రాంతాలకు సాగునీటిని అందిస్తామన్నారు. రూ. 40 వేల కోట్లతో మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి తాగు నీరు సరఫరా చేస్తామన్నారు. విద్యుత్ ఉత్పాదనరంగంలో చేపట్టిన అన్ని ప్రాజెక్టులను అనుకున్న సమయానికి పూర్తి చేస్తామని అన్నారు. పాల్వంచలోని కేటీపీఎస్ ఏడోదశ విస్తరణ పనులు వేగంగా సాగుతున్నాయని, ఈ ఏడాది డిసెంబర్ నాటికి ఉత్పత్తి జరగనుందని చెప్పారు.

సీఎం కేసీఆర్ ఆశించిన విధంగా తెలంగాణ రాష్ట్రంలో రానున్న మూడేళ్లలో 25 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని సాధించి మిగులు విద్యుత్ ఉత్పత్తి రాష్ట్రంగా మార్చాలనే సంకల్పంతో కృషిచేస్తున్నామన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, సీఎం కేసీఆర్ నిర్దేశించిన విధంగా రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి, కొత్త ప్రాజెక్టుల రూపకల్పన వేగంగా జరుగుతోందన్నారు. గృహ, పారిశ్రామిక, వ్యవసాయ వినియోగదారులకు కరెంటు సమస్యలు ఉత్పన్నం కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా అనేక సమస్యలు ఉన్నప్పటికీ విద్యుత్‌ను కొనుగోలు చేసి సరఫరా చేశామన్నారు. సీఎం కేసీఆర్ స్వీయ పర్యవేక్షణ వల్ల కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్, సింగరేణి జైపూర్ థర్మల్ పవర్ ప్లాంట్‌లు త్వరిత గతిన పూర్తి చేసుకొని ఉత్పత్తి చేసుకోగలిగామని అన్నారు. రైతులకు కూడా 24గంటలు విద్యుత్ సరఫరా చేయాలన్నదే సీఎం కేసీఆర్ ఏకైక లక్ష్యమన్నారు. ఈ విషయంపై ప్రతిపక్షాలు చేస్తోన్న తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దన్నారు. వాస్తవ అభివృద్ధిని చూడాలన్నారు. నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు రూ.2500 కోట్లతో డిస్ట్రిబ్యూషన్, హెచ్‌టీ లైన్స్, సబ్ స్టేషన్లను నిర్మించి విద్యుత్ సరఫరాలో అవాంతరాలను తొలగించామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావడంతో సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా తీసుకొని విద్యుత్ రంగాన్ని గాడిలో పెట్టారని, దీని వల్ల రైతులు, అన్ని వర్గాల వినియోగదారులు సంతోషంగా ఉన్నారన్నారు.

## రైళ్లలో నిలబడే చోటు కూడా కరువే

హైదరాబాద్,జనవరి13(ఆర్ఎన్ఎ): కర్నూల్ వైపు వెళ్లే రైళ్లలో రద్దీతో ప్రయాణికుల నానాయాతన పడుతున్నారు. ఓ వైపు అయ్యప్ప భక్తులు మరోవైపు సంక్రాంతి రద్దీతో నిబడడానికి కూడా చోటు లేకుండా ప్రయాణికులు పరుగులు తీస్తున్నారు. రైలెక్కితే చాలన్న రీతిలో ప్రయాణికులు వెళుతున్నారు. ఎక్స్‌ప్రెస్, సూపర్‌ఫాస్టు రైళ్లలో నిలబడి ప్రయాణిస్తుం డగా.. ప్యాసింజర్ రైళ్లలో నిలబడటానికి కూడా చోటు ఉండటం లేదు. కాచిగూడ నుంచి చిత్తూరు, బెంగళూరు, యశ్వంత్‌పూర్, తిరుపతి, కర్నూలు, గుంటూరు, గుంతకల్ ఇలా ప్రతి రైల్లోనూ ప్రయాణికుల రద్దీ తీవ్రంగా ఉంది. బస్సుల్లో ఏకంగా ప్రత్యేక ఛార్జీలు వసూలు చేస్తుండటంతో ప్రయాణికులు రైళ్లను ఆశ్రయిస్తున్నారు. రైళ్లకు సంక్రాంతి రద్దీ పెరిగడంతో హైదరాబాద్ నుంచి కర్నూలు వైపు వెళ్లే రైళ్లన్నీ ప్రయాణికులతో కిటకిటలాడు తున్నాయి. హైదరాబాద్ నగరంలో స్థిరపడినవారు, వివిధ పనులపై వచ్చిన వారు సొంతూళ్లకు వెళ్తున్నారు. దీంతో మహబూబ్‌నగర్ రైల్వే స్టేషను మీదుగా వెళ్లే ప్రతి రైలుకు రెండు రోజులుగా రద్దీ పెరిగింది. గుంటూరు, కర్నూలు టౌన్, చెన్నైఎగ్మూర్ రైళ్లు ప్రయాణికులతో కిక్కిరిశాయి.

# జనగామ పీఠంపై టీఆర్ఎస్ గురి

### నేటితో ముగియనున్న ఉపసంహరణలు
### రెబల్స్ లేకుండా అధికార పార్టీ జాగ్రత్తలు

జనగామ,జనవరి13(ఆర్ఎన్ఎ): జనగామలోని వార్డులన్నీ క్లీన్ స్వీప్ చేసి మున్సిపల్‌పై గులాబీ జెండా ఎగరవేయాలనే లక్ష్యంతో టీఆర్ఎస్ వ్యూహ రచన చేస్తున్నది. ఇప్పటికే గెలుపు తమదేనన్న ధీమాతో టీఆర్ఎస్ ముఖ్య వర్గాలు ఉన్నాయి. ఇందుకు అనుగుణంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డిలు ఎవరికి వారు వ్యూహాలతో ముందుకు సాగుతున్నారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా గులాబీ పార్టీ ప్రత్యేక వ్యూహంతో ముందుకు సాగుతున్నది. నామినేషన్ల పర్వం ముగిసిన నేపథ్యంలో టీఆర్ఎస్ అభ్యర్థిత్వానికి తీవ్ర పోటీ నెలకొంది. దీంతో రెబల్సం తెరపైకి రాకుండా పార్టీ శ్రేణులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. 14వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ ఉండడంతో పోటీదారుల మధ్య సయోధ్య కుదిర్చేందుకు పార్టీ శ్రేణులు చర్యలు చేపట్టారు. మరోవైపు జనగామపై గులాబీ జెండా ఎగరడమే లక్ష్యంగా పావులు కదుపుతున్నారు. వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి.. ప్రతి ఓటరును కలిసి ఓటు అడిగేలా నాయకులు వార్డుల వారీగా ఇన్‌చార్జీలకు బాధ్యతలు అప్పగించనున్నారు.

నాలుగైదు వార్డులు కలిపి ఓ ముఖ్య కూడలి వద్ద సభను ఏర్పాటు చేయడానికి సిద్ధమయ్యారు. ఏయే సమయాల్లో ఎక్కడెక్కడ నిర్వహించాలో నిర్ణయించుకుంటారు. కచ్చితంగా గెలుస్తామనే వార్డులో ప్రచారంలో లోటు ఉండకుండా ఇప్పటి నుంచే తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. బీ–ఫారాలు సమర్పించిన తర్వాత పార్టీ జెండాతో వీధుల్లో ప్రచారం చేయనున్నారు. అప్పటి వరకు టికెట్ కచ్చితంగా వస్తుందని సంకేతాలు అందిన వారు పార్టీ జెండాలు లేకుండా ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుస్తున్నారు. వార్డులోని తమ బంధువులు, మిత్రులు, యూత్ సభ్యులు, వివిధ సంఘాల ప్రతినిధులు, వార్డు ముఖ్యులను కలుస్తూ ముందుకెళ్తున్నారు. ఇక 14వ తేదీ తర్వాత అధికారికంగా ప్రచార పర్వాన్ని హోరెత్తించనున్నారు. సామాజిక మాధ్యమాలైన వాట్సప్, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రాం వంటి వాటిని వినియోగించుకోనున్నారు. టీఆర్ఎస్ చేపట్టిన, చేపట్టబోయే కార్యక్రమాలను తక్కువ నిడివి గల వీడియోలను ప్రజలకు చేరవేయనున్నారు. ఈ వీడియోల్లో ఆయా వార్డుల అభ్యర్థుల వివరాలు ఉంటాయి. ప్రతి వార్డులో టీఆర్ఎస్ పరిశీలకుడు ఉంటాడు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డితో ముఖ్య నేతలతో సమాలోచనలు జరిపి ఓ నిర్ణయానికి వస్తున్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు తుది నిర్ణయాన్ని తీసుకుంటూ ముందుకెళ్లనున్నారు. టీఆర్ఎస్‌లో రెబల్స్ బెడద ఉండకపోవచ్చని పార్టీ సీనియర్ నేతలు భావిస్తున్నారు. వివిధ వార్డుల నుంచి టీఆర్ఎస్ టికెట్ ఆశించి నామినేషన్లు దాఖలు చేశారు. అత్యధికంగా 1వ వార్డు నుంచి దాఖలయాయి. అయితే, ఒక్కరికే బీ–ఫారం దక్కనుంది. బీ–ఫారం దక్కించుకున్న వారు మినహా.. మిగతా వారంతా నామినేషన్లు ఉపసంహరించు కోనున్నారు. పార్టీ ముఖ్యులు మాట్లాడి నామినేషన్ వేసిన వారి మధ్య సయోధ్య కుదురుస్తున్నారు. దాదాపు ఇప్పటికే చాలా వార్డుల్లో నామినేషన్లు ఉపసంహరించుకుని పార్టీ అభివృద్ధికి, అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. బరిలో నిలిచే వారి తుది జాబితా విడుదలయ్యాక వార్డులన్నీ క్లీన్‌స్వీప్ చేయడంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించనుంది.

## పట్టణాల్లో గెలుపే లక్ష్యంగా టీఆర్ఎస్ వ్యూహం

### అభివృద్ధి కార్యక్రమాలు గడపగడపకు తీసుకుని వెళ్లేలా ప్రచారం

కామారెడ్డి,జనవరి 13(ఆర్ఎన్ఎ): పురపాలికల్లో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని టీఆర్ఎస్ నిర్ణయించింది. అలాగే మరింత అభివృద్ధి ఎలా చేయబోతున్నదీ విస్తామని అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు నేతలు దిశానిర్దేశం చేశారు. జిల్లాలో మూడు మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో ప్రధాన నేతలతో సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికలపై చర్చించారు. పట్టణాల్లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు జరిగాయని, ప్రతి వార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించారని అన్నారు. ప్రతి మండలం నుంచి పది మంది కార్యకర్తలు ప్రచారంలో పాల్గొనాలన్నారు. అన్ని వార్డుల్లో టీఆర్ఎస్ జెండా ఎగురవేసేలా కార్యకర్తలు పనిచేయాలని సూచించారు.

ఇదిలావుంటే మున్సిపల్ ఎన్నికల వేళ ఆర్మూర్‌లో బీజేపీకి గట్టి షాక్ తగిలింది. ఆర్మూర్ పట్టణ బీజేపీ కార్యదర్శి పూజ నరేందర్ బీజేపీ వీడి కారెక్కారు. 25 ఏండ్లుగా బీజేపీ అభివృద్ధికి ఆయన పాటు పడుతున్నారు. ఇటీవల కమలం పార్టీకి గుడ్‌బై చెప్పి ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో టీఆర్ఎస్‌లో చేరారు. పూజ నరేందర్‌కు ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి గులాబీ కుండువా కప్పి టీఆర్ఎస్‌లోకి సాదరంగా ఆహ్వానించారు. ఆర్మూర్ పట్టణ బీజేపీ కార్యదర్శి పూజ నరేందర్ ఆ పార్టీని వీడడం బీజేపీకి కోలుకోలేని దెబ్బ తగిలినట్లయ్యింది. ఇప్పటికే ఆర్మూర్ మున్సిపల్‌లో కౌన్సిలర్లుగా పోటీ చేసేందుకు అభ్యర్థులు సైతం దొరకక బీజేపీ పెద్దలు తలలు పట్టుకుంటుంటే, సీనియర్ నాయకుడు పార్టీని వీడడంతో గందరగోళానికి దారితీసింది. గత ఎంపీ ఎన్నికల్లో ఎంపీగా ధర్మపురి అరవింద్‌ను గెలిపిస్తే, పసుపు బోర్డు తెస్తామని మేమే ప్రచారం చేశామని, తీరా ఎంపీగా గెలిచిన తర్వాత దానికి భిన్నంగా ఎంపీ మాట్లాడడం విడ్డూరమన్నారు. రానున్న రోజుల్లో టీఆర్ఎస్ పార్టీ ద్వారానే ఆర్మూర్‌లో మరింత అభివృద్ధి జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. టీఆర్ఎస్ ఆధ్వర్యంలోనే పసుపు బోర్డు వస్తుందన్నారు. మాజీ ఎంపీ కవిత, ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిలు పసుపు బోర్డు సాధనకు, పసుపు పంటకు మద్దతు ధరల కోరకు పోరాటాటు చేశారన్నారు. అలాగే ర్మూర్ పట్టణంలోని టీచర్స్ కాలనీకి చెందిన కాలనీ కమిటీ మాజీ అధ్యక్షుడు, రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి రామాగౌడ్ కూడా ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు.

## సంక్రాంతి సంబరాలకు దూరం: నారా భువనేశ్వరి

చంద్రగిరి,జనవరి 13(ఆర్ఎన్ఎ): సంక్రాంతి సంబరాలకు తమ కుటుంబం దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నట్లు టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు సతీమణి భువనేశ్వరి వెల్లడించారు. అమరావతి రైతులు, మహిళలు బాధల్లో ఉండటంతో సంక్రాంతి సంబరాలు చేసుకోవడానికి తమకు మనసు రావడంలేదన్నారు. వారికి మద్దతుగా నిలిచి, అండగా ఉండాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నా మన్నారు. ఏటా నారా, నందమూరి కుటుంబాలు కలిసి నారావారిపల్లెలో సంక్రాంతి సంబరాలు చేసుకునేవి.అమరావతిలో రైతులు, మహిళలు చేస్తున్న ఉద్యమానికి హ్యాట్సాఫ్ చెప్పారు. అంతకుముందు మనవడు దేవాన్ష్, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి గ్రామదేవత దొడ్డి గంగమ్మకు, కులదైవం నాగాలమ్మకు భువనేశ్వరి పూజలు నిర్వహించారు. తరతరాలుగా ఏటా నాగాలమ్మకు పూజలు చేస్తామని, అందులో భాగంగానే ఇప్పుడు పూజలు చేశామన్నారు. చంద్రన్న మీద నమ్మకంతో, తమ పిల్లలకు భవిష్యత్తు ఉంటుందని భావించి, ఆ రైతులు రాజధానికి భూములిచ్చారని, ఆ రాజధాని కోసం ఇప్పుడు పోరాడు తున్నారని చెప్పారు. మహిళలు తలచుకుంటే ఏదైనా సాధ్యమవుతుందన్నారు. గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి, చంద్రబాబు తల్లిదండ్రులు నారా ఖర్జూరపునాయుడు, అమ్మణ్ణమ్మ సమాధులకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

